జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 11-6-2024 పేజీలు : 4

## హెూమ్ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి**
కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కు మోడీ మంత్రి వర్గంలో కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కింది. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి గా అవకాశం దక్కింది. బండి సంజయ్ కు మంత్రి పదవి దక్కడతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. గతంలో కరీంనగర్ ఎంపీగా పని చేసిన విద్యా సాగర్ రావు కూడా కేంద్ర హెూమ్ సహాయ మంత్రి గా పని చేశారు. తిరిగి అదే పునరాగతం అయింది. సంజయ్ కు హెూం శాఖ సహాయ పదవి దక్కడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో తేలియడారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

- స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.. - పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.. - వర్షాకాలంలో అధికారులు
- బాధ్యతాయుతంగా పనిచేయాలి.. - వరదల నివారణకు చర్యలు తీసుకోవాలి.. - మంచి నీరు కలుషితం కాకుండా చూడాలి..
- వ్యాధుల నియంత్రణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.. స్వశక్తి మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రత్యేక చర్యలు
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డీ సీతక్క
- వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష..




**జమ్మికుంట, జూన్10(ప్రజాజ్యోతి):** వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ సీతక్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యాధులను నియంత్రణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో మంచినీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను తరచూ శుభ్రపర చాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలని పేర్కొన్నారు. డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా వెంట వెంటనే షిల్ట్ తొలగించాలని, ఈ మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నల్లాల వద్ద, బోర్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. దోమల నియంత్రణకు కృషి చేయాలని, విష జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి ట్యాంకుల్లో ఎప్పటి కప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కోటిమంది స్వశక్తి మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందుకోసమే స్కూల్ యూనిఫామ్స్ తయారీ బాధ్యతను మహిళలకు అప్పగించామని చెప్పారు. గ్రామం, మండలం, జిల్లా నీ సొంత గ్రామాలుగా భావించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పురాతన ఇండ్లను గుర్తించాలని, ఎలాంటి నష్టం కలుగ కుండా చూడాలని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అన్నీ జాగ్రత్తలు తీసుకోవా లని ఆదేశించారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమా లను మంత్రి సీతక్కకు వివరించారు. జిల్లాలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయిస్తున్నామని వివరించారు. వ్యాధుల ప్రబలకుండా వైద్య శాఖ అధికారులతో కలిసి ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విష జ్వరాలు, డెంగీ ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్రైనేజీల్లో షిల్ట్ తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నా మని చెప్పారు. స్కూల్ యూనిఫామ్స్ 96 శాతం పూర్తయ్యాయని, మంగళవారం వరకు సిద్ధం చేసి ఉంచుతామని వివరించారు. స్వశక్తి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు తీరుపై సర్వే వేగవంతంగా చేపడుతు న్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో ఎక్కడ ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నామని వివరిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ శ్రీనివాస్, డీపీఓ రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు రానున్న కోకా కోలా గ్రూప్ కంపెనీ

## అట్లాంటాలో జోనథన్ రీఫ్ తో మంత్రుల భేటీ



**కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి**
పెద్దపల్లి జిల్లాకు మహర్దశ రానున్నది. జిల్లాలో కోకా-కోలా గ్రూప్ కంపెనీ ఏర్పాటు చేసేందుకు ఆ కంపెనీ యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. కోకా-కోలా గ్రూప్ కంపనీ ఏర్పటైతే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధించడంతో పాటు ఉపాధి అవకాశాలు లభించునున్నాయి. కోకా-కోలా గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్ తో మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు సమావేశం అయ్యారు. అమెరికా పర్యటనలో ఉన్న ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇవ్వాల అట్లాంటాలోని కోకా-కోలా హెడ్ క్వార్టర్స్ లో కంపెనీ అంతర్జాతీయ ప్రభుత్వ సంబంధాల విభాగ గ్రూప్ డైరెక్టర్ జోనథన్ రీఫ్ తో సమావేశమయ్యారు. . ఇరువురు నేతలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోకా-కోలా మేనేజ్ మెంట్ ను ఆహ్వానించారు. దాదాపు గంటన్నర సేపు జరిగిన సమావేశంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన పరిస్థితులను విజువల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎక్కడ ప్లాంట్ స్థాపించినా అందుకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని కోకా-కోలా ప్రతినిధులకు మంత్రి శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. భారత దేశంలో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా మారిందని.. పారిశ్రామిక ప్రాంతమైన పెద్దపల్లి జిల్లాలో ఎక్కడైనా పెట్టవచ్చని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ లో అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని మంత్రుల బృందం జోనథన్ కు వివరించా రు. తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానం పట్ల సానుకూలంగా జోనథన్ స్పందించిన్నట్లు సమాచారం. హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. మంత్రులతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, పెట్టుబడుల శాఖ స్పెషల్ సెక్రెటరీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తోపాటు ఇతర బృందం పాల్గొన్నారు.

వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై

# సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి

**ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ డిమాండ్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని,ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)ఆధ్వర్యంలో ప్లే కార్డులు పట్టుకొని బస్టాండ్ వద్దనిరసన తెలియ చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందని వారు అన్నారు. హర్యానా లోని పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందా..? లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.720 మార్కులకు గానూ నీట్ యుజి పరీక్షను పెన్, పేపర్ విధానంలో నిర్వహించారని, ఈ పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉన్నాయన్నారు ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పు సమాధానానికి ఒక నెగెటివ్ మార్కు ఉంటుందని, అటువంటి పరిస్థితిలో.. ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయన్నారు. ఎవరైనా ఒక ప్రశ్నను వదిలివేస్తే, 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయి. ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతో పాటు తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులు వస్తాయి. కానీ ఈసారి నీట్ యుజి పరీక్షలు కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు తమకు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ వివాదంపై తాజాగా ఎన్టీఏ వివరణ ఇచ్చిందని, కొన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహణలో జాప్యం జరిగిందని వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం అభ్యర్థులు హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారని, వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం జరిగిందని డైరెక్టర్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ఇలా గ్రేస్ మార్కులు పొందిన వారిలో మైనస్ 20 నుంచి 720 వరకు మార్కులు వచ్చిన విద్యార్థులు ఉన్నారన్నారు. నీట్ పరీక్షలో కొన్ని సెంటర్లలో విద్యార్థులూ సమయం కోల్పోవడం వల్ల వారు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్టిఏ వివరించిందని, అయితే ఏ ప్రాతిపదికన ఎంత గ్రేస్ మార్క్ ఇచ్చారో మాత్రం ఎన్టిఏ స్పష్టత ఇవ్వలేదన్నారు. కేవలం కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు ఇచ్చారని, మిగతా విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగు రాష్ట్రాలలో కూడా చాలా సెంటర్లలో పేపర్ ఆలస్యంగా రావడం వల్ల విద్యార్థులు సమయం కోల్పోయారని పలువురు నిపుణులు పేర్కొంటున్నారన్నారు. గ్రేస్ మార్కుల ఇవ్వడంపై ఎన్టిఏ వివరణ సంతృప్తికరంగా లేదని, విద్యార్థులు ఎంత సమయం కోల్పోతే ఎంత గ్రేస్ మార్కులు ఇచ్చారో ప్రతిపాదిక వివరించాలని వారు డిమాండ్ చేశారు. నీట్ యుజి పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టిఏ నివృత్తి చేయాలని, అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరూ భావిస్తారని వారు డిమాండ్ చేశారు.ఈ సారి నీట్ పరీక్షలో పేపర్ లీక్ అయ్యిందని, భారీ స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

## పేదింటి విద్యార్థికి ఆర్థిక సాయం...



**జమ్మికుంట, జూన్10( ప్రజాజ్యోతి):** నిరుపేద విద్యార్థుల చదివే లక్ష్యంగా తనకు వచ్చే రైతుబంధు డబ్బుల నుండి విద్యార్థుల చదువులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ వీణవంక కు చెందిన యూవ్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి పేదింటి ఆణిముత్యాలకు అండగా నిలుస్తున్నారు..సోమవారం వీణవంక మండల కేంద్రంలోని తన నివాసంలో వీణవంక మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన పర్లపెల్లి ప్రజ్వల ఎంబిబిఎస్ వైద్య విద్యార్థిని కి తన అనుచరులతో 25వేల నగదు అందజేశారు..ఈ సందర్భంగా ఎంబిబిఎస్ విద్యార్థిని పర్లపెల్లి ప్రజ్వల మాట్లాడుతూ తనా కుటుంబ ఆర్థిక పరిస్థితిని యూవ్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి వివరించిన వెంటనే స్పందించి ప్రతి సంవత్సరం ఆర్థిక సాయం చేస్తున్నందుకు ఉదయ్ నందన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే తన రైతు బంధు డబ్బులను నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువు కోసం వారి భవిష్యత్తు కోసం ఇస్తున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి వ్యక్తి పాడి ఉదయ్ నందన్ రెడ్డి అని అన్నారు..తను కూడా డాక్టర్ చదువు పూర్తి చేసుకుని, పాడి ఉదయ్ నందన్ రెడ్డి నీ ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో భాగం అవుతానని ప్రజ్వల అన్నారు..ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, దసారపు లోకేష్, వంశీకృష్ణ,సమిడ్ల చిట్టి,తాళ్లపెల్లి కుమారస్వామి,నాని,తోట్ల రాకేష్,సిరిగిరి శేఖర్, కోరె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి జన్మదినాన్ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లో తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నేతలు జాజుల జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ ల సమస్యపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తన పోరాటాల వలన బీసీ విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేశారని అన్నారు.ఇట్టి వసతి గృహాల్లో సన్న బియ్యం తో భోజనం పెడుతున్నారని తెలిపారు.బీసీ కులగనన చేయాలని చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ఏర్పాటుకు పోరాటం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.ఎస్ ఆనంద్,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారాజు రాకేష్ చారి , యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ,విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల అధ్వర్యంలో బడి బాట



**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు మంథని ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రాల టీచర్లు బడి - బాట కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించనున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వి.రజిత, జీ. అనసూర్య, డి.రమాదేవి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇంగిలే రామారావు



**జమ్మికుంట, జూన్10(ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో ప్రత్యేక అర్చన పూజ కార్యక్రమాలు చేసి వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషం గా ఉండాలని పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు కరీంనగర్ లోని ఎల్ఎండి వద్ద ఉన్న ప్రజాభవన్ వెళ్లి ఎమ్మెల్యే సత్యనారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు...జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ బుక్స్ పెన్నులు అందజేశారు... ఈ కార్యక్రమం లో జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్, ఎన్ఎస్ యుఐ నాయకులు పర్లపెల్లి నాగరాజు, పాతకాల అనిల్, గోలి కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ మడేలేశ్వర స్వామి సీతాల దేవి ప్రథమ వార్షికోత్సవం



**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బేగంపేట గ్రామంలో రజకుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ మడేలేశ్వర స్వామి సీతాల దేవి ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, అర్చకుల ఆశీర్వచనం పొందిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ మడేలేశ్వర స్వామి సీతాల దేవి ఆశీర్వదంతో రామగిరి మండల ప్రజలు సుఖ సంతోషలతోఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్, బేగంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం రమేష్, బొజ్జ శ్రీనివాస్, సందెల కుమార్, తీగల రాయమల్లు శ్రీరాముల కుమార్ యాదవ్ లక్కర్తి మల్లయ్య అధిక సంఖ్యలో రజక సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్



**సుల్తానాబాద్ జూన్ 10 (ప్రజాజ్యోతి)**
సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో శ్రీ చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిరుతల రామాయణం పాత్రధారులకు సన్మానం చేసిన బీజేపీ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖ సంతోషాతో ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేముల రమేష్, గోస్కుల రంజిత్, అరుణ్, పోచంపల్లి మనోజ్ కుమార్, సాంబ రమేష్, వేముల ప్రవీణ్ కుమార్, పోచంపల్లి ప్రశాంత్, ఇరుముల పవన్, వేముల వంశీ కృష్ణ, రాజ్ కుమార్, శ్రీకాంత్ తోపాటు కమిటీ గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, జూన్10( ప్రజాజ్యోతి):**



భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్వీట్ తినిపించి, శాలువాతో సత్కరించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో ఆకుల రాజేందర్ కి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ప్రజా సేవలో మరింత ముందు ఉంటూ బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు... ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చెన్న మాధవని నరసింహ రాజు ,బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు,వీణవంక మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, శివరాత్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పంపిణీకి సిద్ధంగా ప్రభుత్వ విద్యార్థుల యూనిఫామ్స్

**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :**



మండలంలోని 29 ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించే 1761ఏకరూప దుస్తులు ( యూనిఫాం) రామగిరి విద్యవనరుల కార్యాలయంలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. రామగిరి మండల సమాఖ్య ఆధ్వర్యంలోని మహిళ సంఘాల లోని 60 మంది మహిళ సభ్యులతో కుట్టబడిన 1761 యూనిఫాంలు సోమవారం ఎపియం స్వరూప రాణి విద్యా వనరుల కార్యాలయంలో అందజేశారు. ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులకు అందజేసే యూనిఫామ్స్ ఒక జత కుట్టినందుకు రూ. 15/- చొప్పున మహిళ సంఘాల సభ్యులకు చెల్లించినట్లు ఆమె తెలిపారు. మహిళలకు పని కల్పించి ఆదాయం సమకూర్చడం జరుగుతుందనీ ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు బాపు, శంకర్, శోభరాణి పాల్గొన్నారు.

# సింగరేణికి సీఎండీ చొరవతో ఏటా రూ.800 కోట్లు మిగులు

**- లోన్ రీస్ట్రక్చరింగ్‌తో తక్కువ వడ్డీకి రుణాలు**
**- గణనీయంగా పెరుగుతున్నసంస్థ క్రెడిబిలిటీ, క్రెడిట్ స్కోర్, సంస్థ రేటింగ్**



**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సీఎండీ తీసుకున్న ఓ నిర్ణయం సంస్థకు ప్రతి ఏడాది రూ. 800 కోట్లు ఆదా అయ్యేలా చేసింది. అలాగే సంస్థ క్రెడిబిలిటీ, క్రెడిట్ స్కోర్, సంస్థ రేటింగ్ కూడా గణనీయంగా పెరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. సింగరేణిలో పలు సంస్కరణ చేపట్టారు. అందులో భాగంగా.. సింగరేణి సీఎండీగా శ్రీధర్‌ను తప్పించి బలరాం నాయక్‌ను నియమించారు.

ఆయన తీసుకున్న ఒక్క నిర్ణయంతో సంస్థకు ఏటా రూ. 800 కోట్ల రుణభారం తగ్గింది.వివరాల్లోకి వెళితే.. మంచిర్యాల జిల్లా జైపూర్లో 1,200 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వడ్డీకి లోన్లు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన రూరల్ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్( పీఎఫ్సీ) నుంచి 11 శాతానికిపైగా వడ్డీతో రూ. 6 వేల కోట్లను తీసుకున్నారు. ఈ విషయాన్ని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ గుర్తించారు. తీసుకున్న రుణాల్లో అప్పటికే రూ. 2 వేల కోట్లు చెల్లించగా.. ఇంకా రూ. 4 వేల కోట్లు రుణ బకాయిలు ఉన్నట్లు తేలింది. వడ్డీ రేట్లు తగ్గించాలని ఆర్ఈసీ, పీఎఫ్సీ ఉన్నతాధికారులను బలరాం నాయక్ కలిసి విజ్ఞప్తి చేయగా.. కేవలం ఒక శాతం మాత్రమే తగ్గించేందుకు ఆ సంస్థలు అంగీకారం తెలిపాయి.దీంతో లోన్ రీస్ట్రక్చరింగ్ చేయాలని నిర్ణయించిన సీఎండీ బలరాం నాయక్.. ప్రభుత్వ రంగ, ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయించారు. సింగరేణి సంస్థకు తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చేందుకు ఎస్బీఐ బ్యాంకు ముందుకు వచ్చింది. 7.25 శాతం వడ్డీతో రూ. 3 వేల కోట్లు మంజూరు చేసింది. ఐసీఐసీఐ బ్యాంకు సైతం 6.60 శాతం వడ్డీతో రూ. 1,000 కోట్లు రుణం ఇచ్చింది. ఆ డబ్బును ఆర్ఎఫ్సీ, పీఎఫ్సీకి సెటిల్మెంట్ చేశారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణిపై వడ్డీ భారం తగ్గింది. ఫలితంగా సంస్థకు ఏటా రూ. 800 కోట్ల వరకు మిగులు ఏర్పడింది.సంస్థ క్రెడిట్ రేట్ సైతం గణనీయంగా పెరిగింది. గతంలో సింగరేణి రుణపరిమితి కేవలం రూ. 133 కోట్లు మాత్రమే ఉండగా.. నేడు రూ. 4,650 కోట్లకు చేరింది. సంస్థ డిపాజిట్లు కూడా రూ. 2 వేల కోట్లు మాత్రమే. కొత్త సంస్కరణలతో డిపాజిట్లను గణనీయంగా పెంచగా.. ప్రస్తుతం అవి రూ. 6 వేల కోట్లకు చేరాయి. గ్రాట్యుటీని సైతం రూ. 1,200 కోట్ల నుంచి రూ. 4 వేల కోట్లకు పెంచారు. గతంలో తీసుకున్న రుణాలను వెంట వెంటనే చెల్లిస్తుండటంతో సింగరేణి సంస్థలకు క్రెడిట్ రేట్తో పాటు బ్యాంకుల్లో క్రెడిబిలిటీ కూడా పెరిగింది. సింగరేణికి గతంలో 'ఏఏ-' రేటింగ్ ఉండగా బలరాం నాయకత్వంలో తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా 'ఏఏ'గా మారింది. ఫలితంగా సింగరేణికి లోన్లు ఇవ్వడానికి బ్యాంకర్లు సైతం ముందుకు వస్తున్నట్లు సమాచారం.

# బండి సంజయ్ కి కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం హర్షణీయం

**కరీంనగర్ జిల్లా బిసి బిడ్డ ఎంపీ బండి సంజయ్ కి కేంద్ర మంత్రి పదవి దక్కడం హర్షనీయం**

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించడం హర్షనీయమని బీసీ సంఘాల నాయకులు అన్నారు.బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో కేంద్ర మంత్రి పదవి లభించడం పట్ల బీసీ సంఘం నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, సామాన్య కార్యకర్త నుండి కార్పొరేటర్, ఆ తర్వాత ఎంపీగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి ఎంపీగా గెలిచి కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా స్థానాన్ని సంపాదించుకున్న బండి సంజయ్ కుమార్ అంచలంచలుగా ఎదుగుతూ పార్టీని బలోపేతం చేస్తూ, రానున్న రోజుల్లో తెలంగాణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజయ్ మంత్రి పదవి దక్కడం చాలా హర్షించదగ్గ విషయం. మోడీ గారి నాయకత్వంలో కేంద్రంలో మంత్రి పదవిలలో ఓబీసీలకు 27 మంత్రి పదవులు ఇవ్వడం చాలా సంతోషదాయకం అన్నారు.అలాగే ఈ రాష్ట్రం నుంచి ఈ జిల్లా నుండి బండి సంజయ్ కుమార్ ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడం పట్ల బీసీ సంఘాల పక్షాన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగర్ల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంద బోయిన ప్రసాద్ జంగపల్లి శ్రీనివాస్ మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నాంబ, యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, యువజన సంఘం ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, సంక్షేమ సంఘం మండల ప్రెసిడెంట్ బెల్లం నరేందర్,యువజన సంఘం నగర ఉపాధ్యక్షులు రావుల రాజు, బండి మల్లయ్య యాదవ్, కొలనూరు భార్గవ్,బీసీ సంఘం వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథి పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట,జూన్10( ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మనకొండూరు శాసన సభ్యులు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జద్ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులచే తెలంగాణలో మరిన్ని పదవులు పొంది ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించాలని కోరారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, మాజీ కౌన్సిలర్ దొడ్డే సదానందం, మహమ్మద్ రంజాన్ , వంగ రామకృష్ణ , దొడ్డే నవీన్, కొలుగురి శ్రీనివాస్, యెట్లా అశోక్, పార్లపల్లి నాగరాజు , జునూతుల మారుతి రెడ్డి , మైస సురేష్, రోమాల రాజు, జావిద్ , పాతకల అనిల్ , ఎం ఎస్ యు ఐ జమ్మికుంట మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్ , అరుణ్ , సుధాకర్ , రాజు , సల్లు బాబా , ఫాయాజ్ , అనిల్ వైట్ , పుల్ల రవి , అంబాల రాజు , పాతకాల సాయి కిరణ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ

## మోల్మూరీ శ్రీనివాస్



**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :**
అధికారంలోకి వచ్చిన వెంటనే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి, ఆ విషయాన్నే విస్మరిస్తున్నారని భాజపా మండల అధ్యక్షుడు మోల్మూరీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్ట్ ఏఎల్పిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పట్టించుకున్న రాజకీయ పార్టీనే లేదని, 10 ఏళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తా అని ఇచ్చిన హామీలను మరిచి అధికారాన్ని కోల్పోయిందని, నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సైతం మేమేం తక్కువ కాదన్నట్లు అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి ఇప్పటివరకు వారి సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని వాపోయారు. కనీస వేతనాలు, కుటుంబానికి వైద్యం, పని స్థలంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సింగరేణి క్వార్టర్స్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కంపెనీ లాభాల్లో వీరి కష్టం కూడా ఉందన్న విషయాన్ని సింగరేణి యాజమాన్యం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ శ్రీధర్ శ్రీకాంత్ రాము సురేష్ సంతు కోటి పాల్గొన్నారు

# మోడీ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా సంబరాలు

## - బండి సంజయ్ కి దక్కిన కేంద్ర మంత్రి పదవి- మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి



**జమ్మికుంట, జూన్ 10 (ప్రజా జ్యోతి):**
భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానిగా, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కు అనుకూలంగా పని చేసిందని కొనియాడారు. నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా దేశ రక్షణ విషయంలో కూడా అనేక రకాల మార్పులు తీసుకురావడం జరిగిందని, ఈరోజు దేశం వైపు కన్నెత్తి చూడాలంటే ఉగ్రవాదులు భయపడే పరిస్థితి ఏర్పడిందని, దీనికి కారణం నరేంద్ర మోడీ తీసుకున్న పటిష్టమైన భద్రత కారణాలే కారణమని కొనియాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో దేశంలోని అట్టడుగునున్న వర్గాలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు తీసుకువెళ్లి వారిని అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని తెలియజేశారు.తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని తిరుపతిరెడ్డి మండిపడ్డారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని తిరుపతిరెడ్డి భరోసా ఇచ్చారు...రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాజిపల్లి సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి, సిరిసేడు సింగిల్ విండో వైస్ చైర్మన్ మహమ్మద్ షఫీ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పుల రమేష్, మండల ఉపాధ్యక్షుడు తడిగొప్పుల రమేష్,, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, బండి రమేష్, కంధాల రాజేందర్, సమ్మయ్య, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, అజయ్, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మానకొండూరు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్10( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ దేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరు స్వామి రెడ్డి, మద్దూరి విజయ్ కుమార్, నేరెళ్ల మహేందర్ గౌడ్, సొల్లు బాబు, వేముల పుష్పలత, లావణ్య, సుశీల, లక్ష్మి, రాధ, మహేశ్వరి, కొలిపాక శంకర్,ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, ఎర్ర శ్రీనివాస్, బండారి సదానందం, ఎండి.థౌశిక్,సలీం,ఎండి చాందు, మోరే తిరుపతి,రాఘు వేంద్ర, బిక్షపతి, విద్యాసాగర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, ,ఎర్ర కుమార్, కిరణ్ రెడ్డి,కుర్ర శ్రీనివాస్, సంపత్,తో పట్టు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## బిజెపి నాయకుల సంబరాలు



**సుల్తానాబాద్ జూన్ 10 (ప్రజాజ్యోతి)**
బిజెపి నాయకుల సంబరాలు దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మోదీతో పాటు కేంద్ర మంత్రివర్గ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు 2014లో తొలిసారిగా నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. 2019లో రెండోసారి, ఇప్పుడు 2024లో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సుల్తానా బాద్ మండలం నారాయణపూర్ గ్రామ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో జండా చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అన్నమనేని రఘుపతిరావు ముత్యాల రాజేందర్ భాగ్యలక్ష్మి మహేష్, ఆదిత్య , అనిల్, దేవేందర్, గణేష్, రామ్ అరవింద్ మనోజ్ తో బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ జూన్ 10 (ప్రజా జ్యోతి)**



తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వారి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు

## సర్కారు బడిలోన చదవాలిరా

### పాటను విడుదల చేసిన మంత్రి పొన్నం




**జమ్మికుంట, జూన్10( ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ బడులలో చదువే విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి వివిధ ఉచిత పథకాలను తెలియజేస్తూ రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ రాసిన సర్కారు బడిలోన చదవాలిరా అనే మోటివేషన్ పాటను బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మనపల్లెమస్తి యూట్యూబ్ చానల్ లో ఆదివారం రాత్రి హుస్నాబాద్ లో మంత్రి కార్యాలయంలో పోస్టర్,పాట ను విడుదల చేశారు.ఈ సందర్భంగా పూర్తి పాటను వీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఎన్నో ప్రణాళికలు చేపడుతుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించి బంగారు భవితకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు..అనంతరం బిసి సంక్షేమ మంత్రి మార్క అనిల్ గౌడ్, అనపురం రమేశ్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు....ఈ పాటను అనపురం రమేశ్ గౌడ్ రాసి పాడగా ఫిమేల్ సింగర్ గా మంచాల నిఖిల పాడారు..మ్యూజిక్ విల్సన్ అందించగా డివోపి సంతోష్ స్టార్ చేశారు...కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి,కేతిరి లక్ష్మారెడ్డి,కర్ణకంటి మంజుల అనపురం శ్రీనివాస్,గడ్డం కనకయ్య,సారయ్య,పిల్లి రమేశ్,రాజు,వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## మోడీ 3.ఓ పై భాజపా శ్రేణుల సంబరాలు



**రామగిరి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :**
దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేయడంపై ఆదివారం రాత్రి రామగిరి మండల కేంద్రం సెంటినరీకాలనీలో బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. కల్వ చర్ల నుంచి పన్నూర్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీగా వచ్చి ప్రధాన రహదారిపై బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా భాజపా మండలాధ్యక్షుడు మొల్మూరీ శ్రీనివాస్ మాట్లాడుతూ 2014లో మే 26వ తేదీన తొలిసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేశారనీ, ఆ తర్వాత 2019లో మే 30న రెండవసారి మళ్లీ బాధ్యతలు తీసుకున్నారనీ, ఇప్పుడు ముచ్చటగా మూడోసారి జూన్ 9న మోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టారని పేర్కొన్నారు. ముందు నుంచి గెలుపొందుతామని చెబుతూ వచ్చిన మోడీ అనుకున్న లక్ష్యాన్ని సాధించారని తెలిపారు. దేశ చరిత్రలో జవహర్లాల్ నెహ్రూ వరుసగా మూడుసార్లు ప్రధాని అయ్యారనీ ఇప్పుడు మోదీ మూడవసారి ప్రధానిగా ఎన్నికై చరిత్ర సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు

- శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.
- 14వ వార్షిక మహోత్సవ వేడుకకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము.
- మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం
- ఆలయంలో శక్తి స్వరూపులుగా శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు
- నిష్టతో కొలిచిన భక్తులకు కొంగుబంగారంగా మారిన అమ్మవార్లు
- తెలంగాణలోనే శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లతో కొలువుదీరిన అరుదైన ఏకైక దివ్య క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం
- దేవాలయంలో ఏ ఉత్సవమైన కన్నుల పండుగే...
- ఈనెల 11 తేదీన చతుర్దశ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయం పై ప్రత్యేక కథనం.

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురిలో శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ అనంత నాగేంద్ర స్వామి దేవత మూర్తులతో కొలువైన దివ్య, మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ (14) వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు మంగళవారం రోజున శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. వార్షికోత్సవ మహోత్సవ వేడుకల కోసం శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది.. విజయానికి ప్రతిరూపంగా నిలిచే శ్రీ మహాదుర్గ అమ్మవారు, భోగభాగ్యాలు, సకల సిరిసంపదలు అందించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, జ్ఞానానికి, విద్యకు ప్రధాయినిగా నిలిచే శ్రీ మహాసరస్వతి అమ్మవారు ఒకే చోట నిలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయము. హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ పర్యవేక్షణలో, దేవాలయ నిర్వాహకులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో 17/6/2010వ సంవత్సరంలో శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి , శ్రీ మహాసరస్వతి, శ్రీ లక్ష్మి గణపతి, అనంత నాగేంద్ర స్వామి సహిత నవగ్రహ దేవత విగ్రహ ప్రతిష్టతో శ్రీ మహాశక్తి దేవాలయానికి అంకురార్పణ జరిగింది. అరుదుగా ఉండే దేవాలయాలలో శ్రీ మహాశక్తి దేవాలయం ఒకటిగా చెప్పుకోవచ్చు. తెలంగాణ వ్యాప్తంగా ఏక్కడ లేని విధంగా శక్తి స్వరూపులైన ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి దేవి ఇక్కడి మహాశక్తి దేవాలయంలో కొలువు తీరడంతో ప్రసిద్ధ దివ్య క్షేత్రంగా విరాజిల్లుతుంది. నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మ వార్లు కొంగు బంగారంగా నిలిచారు.శ్రీ మహాశక్తి దేవాలయంలో ఏ ఉత్సవం చేసిన అమ్మవారి ఆశీస్సులతో కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత చెప్పుకోవచ్చు. ధనుర్మాస%శీ%, శ్రావణమాసం, ఆశ్వీయుజ మాసం, కార్తీక మాసాలలో వచ్చే పండుగలు, వసంత పంచమి, శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు, శ్రీ సీతారాముల కళ్యాణం, ఉగాది పర్వదిన వేడుకలతో పాటు హిందూ సాంప్రదాయ పండుగలన్నింటి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో శాస్త్రోత్తకంగా ప్రత్యేక పూజా, హోమ కార్యక్రమాలు నిర్వహించడం దేవాలయంలో ప్రత్యేకత. శివరాత్రి సందర్భంగా శివ పూజ మరియు లింగార్చన, ప్రతి నెల సంకష్టహర చతుర్థి పూజలు, ఆ రోజు లక్ష్మీ గణపతి హోమం, కార్తీక మాసంలో సామూహిక సత్యనారయణ వ్రతం, శ్రావణ మాసంలో ప్రతి శుక్రవారం కుంకుమార్చనలు, ఒడిబియ్యం సమర్పణ, వరలక్ష్మి వ్రతం, మహిళలు వాయినాలు ఇచ్చుకుంటారు. వినాయక నవరాత్రులు, దీపావళి సందర్భంగా లక్ష్మీ పూజలు, శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు, మూల నక్షత్రం సందర్భంగా పల్లకి సేవ, తొమ్మిది రోజులు దాండియాతో పాటు, విజయదశమి రోజున షమీ పూజ, వాహన పూజలు, శ్రీ మహాదుర్గ అమ్మవారు కొలువైన ఇక్కడి ప్రాంతంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా అట్టహాసంగా కన్నుల పండుగగా జరుగుతాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి దీక్ష



తీసుకునే భక్తులు వేలాదిగా ఇక్కడి దేవాలయానికి వచ్చి అర్థ మండలం, మండల దీక్ష చేపడుతున్నారు. అలాగే ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారు చిన్నారుల అక్షరాభ్యాస స్వీకార మహోత్సవానికి కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా మారింది. దేవాలయం అనునిత్యం సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన వేడుకలకు నేలువుగా నిలుస్తుంది. పరీక్షల సమయంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కుంకుమార్చనలతో, నిత్య పూజలతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని కొలిచే మహిళలకు భోగభాగ్యాలు, సిరిసంపదలు, సౌభాగ్యాలు, దీర్ఘ సుమంగళిగా దీవెనలుఇచ్చే అమ్మవారిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధి చెందింది. మొక్కు మొక్కుకొని 11 ప్రదక్షిణలు చేసి....కోరిక తీరాక శక్తి కొలది ప్రదక్షిణలు చేయడం ఇక్కడి ప్రత్యేకత. దీంతో నిత్యం దేవాలయానికి భక్తులు పోటెత్తుతున్నారు.14 ఏళ్ల దేవాలయ ప్రస్థానంలో ఆలయ విశిష్టత నేడు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. దివ్య మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ మహాశక్తి దేవాలయాన్ని సందర్శించడానికి అనునిత్యం అశేష సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తున్నారు. ముఖ్యంగా శ్రీ మహాశక్తి దేవాలయం ఏర్పాటై 13సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేశారు. హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి ఆధ్వర్యంలో నేడు మంగళవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ 14వ వార్షికోత్సవము నిర్వహించనున్నారు.ఉదయం 4:30 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంత నాగేంద్ర స్వామి వారికి జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యా వాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం, లక్ష్మీ గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగ అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం చేపట్టనున్నారు. సాయంత్రం 7 గంటలకు సుహాసినిలచే సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా కార్యక్రమాలను వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ వార్షికోత్సవ వేడుకల్లో పూజా కార్యక్రమాల్లో సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొంది, కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి కార్పొరేటర్లు

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి కార్పొరేటర్లు సోమవారం ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు



తెలియజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కరీంనగర్ పట్టణ (1) ఇన్చార్జి , కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ , పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్ , చొప్పరి వేణు తదితరులు ఉన్నారు.